క్లుప్తంగా

ఆదాయంతోనే గ్రామాల అభివృద్ధి



ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: గ్రామ పంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలోని ఎస్‌కే రావు ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన 64 మంది స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ పంచాయతీరాజ్, సీనియర్ కన్సల్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సభలో లక్ష్మీనర్సింహారెడ్డి ప్రసంగించి గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రొఫెసర్ దిలీప్‌కుమార్ పాల్, అంజన్‌కుమార్ బాంజీయా, అన్నాదొరై, అజిత్‌కుమార్, ఆశాలత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ మార్చాలి



రిలే దీక్షలో రైతులు, నాయకులు

కడ్తాల్: 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ రద్దు చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన రిలేదీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో నాగేశ్, శ్రీనివాస్‌జీ, గణేశ్‌ముదిరాజ్, శివ, పవన్‌లు కూర్చున్నారు. దీక్షలు చేపట్టిన రైతులకు, వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లోని రైతుల వ్యవసాయ పొలాల మీదుగా 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటుతో తీవ్రంగా నష్టపోతున్నామని, వెంటనే అలైన్‌మెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న రాజు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదపలో ఉన్న వారికి అండగా నిలవాలని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు జెర్కొని రాజు అన్నారు. మండలంలోని కప్పపహాడ్ గ్రామానికి చెందిన జంగిలి అరుణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాజు బుధవారం గ్రామానికి చేరుకొని అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పిల్లల చదువుల కోసం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారి అండగా ఉండాని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, వీరయ్య, జలందర్‌గౌడ్, అశోక్, శంకరయ్య, యాదయ్య, శివకుమార్, జలందర్, శివ, కిషోర్, శ్రవణ్, సాయి, సన్నీ, అజయ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు

కొత్తూరు: వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి గోపాల్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదు ఎకరాలలోపు ఉన్న భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు యాభై శాతం, మిగితా వారికి నలభై శాతం సబ్సిడీతో యంత్రాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బ్యాటరీ స్ప్రేయర్లు, సీడ్, ఫర్టిలైజర్ డ్రిల్స్, డ్రం సీడర్, కల్టివేటర్, బాండ్ ఫార్మర్, పవర్ టిల్లర్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆధార్‌కార్డు, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్‌సీ బుక్, రెండు ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మట్టి రోడ్డు.. అవస్థలు చూడు!

- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న మండలవాసులు
- సమస్యల వలయంలో నాగిళ్ల గ్రామం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



నాగిళ్ల–మాడ్గుల రహదారి దుస్థితి

మాడ్గుల: అస్తవ్యస్తమైన గ్రామీణ రోడ్లతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ఆపసోపాలు పడుతున్నారు. మండలంలోని నాగిళ్ల నుంచి అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్, కాట్రగాని తండా గ్రామస్తులు మాడ్గులకు రావాలంటే మట్టి రోడ్డే దిక్కు. అది కూడా గుంతలమయంగా మారడంతో వర్షాలు పడితే నరకయాతన అనుభవిస్తున్నారు. దీంతో నిత్యం పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చినుకు పడితే చిత్తడే

చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారడంతో నాగిళ్ల నుంచి మాడ్గులకు మార్గంలో దొడ్లపహాడ్ వద్ద ద్విచక్ర వాహనదారులు బురదలో జారి పడుతున్నారు. నాగిళ్లవాసులు మండల కేంద్రానికి రావాలంటే ఐదు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డులో ప్రయాణించి తరువాత బీటీ రహదారిని ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించింది. గ్రామస్తులు అనేక సార్లు రోడ్డు వేయాలని గత ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం బీటీ రోడ్డు వేయాలని కోరుతున్నారు.

పొంగుతున్న డ్రైనేజీ

నాగిళ్ల గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎటు చూసినా డ్రైనేజీ నీరు వీధుల్లో ప్రవహిస్తూనే ఉంది. చెత్త కుప్పలైతే గుట్టలుగుట్టలుగా దర్శమిస్తున్నాయి. దీంతో నిత్యం ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలు ప్రబలి అంటువ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలనలో నడుస్తున్న గ్రామాలు నిధులు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో కార్యదర్శుల పరిస్థితి సైతం అగమ్యగోచరంగా మారింది.



నాగిళ్లలో పారుతున్న డ్రైనేజీ నీరు

రహదారి నిర్మించాలి



గ్రామం నుంచి ఎటు వెళ్లాలన్నా, బయటి వ్యక్తులు రావాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది. వర్షాకాలంలో అయితే వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి. ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నిధులు మంజూరు చేసి రహదారి నిర్మించాలి.

– రఘుపతి, గ్రామస్తుడు, నాగిళ్ల

ఇబ్బంది పడుతున్నాం



గ్రామం నుంచి ఎటు వెళ్లాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది. అన్నీ మట్టి రోడ్లు కావడంతో గుంతలతో తిప్పలు తప్పడం లేదు. వర్షకాలంలో సమస్య మరీ ఎక్కువ. రెండు, మూడు కిలో మీటర్ల దూరం రహదారి నిర్మించేలా నిధులు మంజూరు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

– రాములు, గ్రామస్తుడు, నాగిళ్ల

ఓటరు తుది జాబితా విడుదల



ఆమనగల్లు: ఓటరులిస్ట్‌ను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ కుసుమమాధురి

ఇబ్రహీంపట్నం: ఓటరు తుది జాబితాను బుధవారం విడుదల చేశారు. మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీలు, 10 ఎంపీటీసీ స్థానాలు న్నాయి. మొత్తం 31,835 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 15,780 మంది, మహిళలు 16,053 మంది, ఇద్దరు ఇతరులుగా ఉన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో 144, ఎంపీటీసీ పరిధిలో 58 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. స్థానిక ఎంపీడీఓ వెంకటమ్మ, సూపరిండెంటెంట్ యెల్లంకి జంగయ్యగౌడ్‌లు సిబ్బందితో కలిసి మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డు తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు.

ఆమనగల్లు ఓటర్లు 14,712 మంది

ఆమనగల్లు: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆమనగల్లు మండల ఓటర్లు 14,712గా అధికారులు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటరు లిస్టు తుది జాబితాను, పోలింగ్ కేంద్రాల సంఖ్యను ఎంపీడీఓ కుసుమమాధురి ప్రకటించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఓటరు లిస్ట్‌ను ప్రదర్శించారు. మొత్తం ఓటర్లలో మహిళలు 7311 మంది, పురుషులు 7401గా ప్రకటించారు. అలాగే 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కడ్తాల్ ఓటర్లు 34,112 మంది

కడ్తాల్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు తుది ఓటరు జాబితాను ఎంపీడీఓ సుజాత, అధికారులతో కలిసి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 34,112 ఉండగా, స్త్రీలు 16,621, పురుషులు 17,489, ఇతరులు ఇద్దరు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలు 60 ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: రాజీవ్ యువ వికాసం పథకం కింద యువతకు ఉపాధి కల్పిస్తామని దరఖాస్తులు స్వీకరించి ఐదు నెలలు కావొస్తున్నా ప్రభుత్వం ఒక్కరికి కూడా నిధులు మంజూరు చేయలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నింగ్యారి యాదగిరి ఆరోపించారు. ఈ మేరకు బీజేపీ నాయకులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుజాతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి నిధులు మంజూరు చేసి, యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు అంజయ్యయాదవ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్యే నారాయణరెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భగీరథ సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నం: నాలుగు రోజుల పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గొరిదేవిపల్లి సబ్‌స్టేషన్, 2,500 కేడబ్ల్యూ పంపుల రెగ్యులర్ మెయింటనెన్స్ పనులు చేయాల్సిన కారణంగా గురువారం ఉదయం 6 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి అక్కడి నుంచి తాగునీటి సరాఫరా ఉండదని చెప్పారు. ఈ అంతరాయన్ని గమనించి ప్రజలు తాగునీటిని పొదుపు వాడుకోవాలని సూచించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఇబ్రహీంపట్నం: వినోభానగర్‌లోని మాతాపితురుల సేవా సదనంలోని బజారు దీక్షిత 12వ జయంతిని పురస్కరించుకొని బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె దీక్షిత ఇటీవల అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా దీక్షిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని సీఐ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నందిగామ: మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ పాషాకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు జరుగుతుందన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

ఆమనగల్లు: కందుకూరు మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షుడు దరువుల శంకర్ కోరారు. పట్టణంలోని మండల పరిషత్‌కార్యాలయ ఆవరణలో జిల్లా మహాసభల కరపత్రాలను బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మసున ఆనంద్‌కుమార్, కోట్ల వెంకటేశ్, రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షుడు యూనుస్, సభ్యులు తిరుపతి, శ్రీను, ఇమ్రాన్, రాజు, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నూతన మండల కమిటీతో నాయకులు

కడ్తాల్: తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ప్రతి నెల రూ.26 వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులకు ప్రతినెల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని కోరారు. మూడు నెలలుగా బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం ఎంపీడీఓకు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

నూతన మండల కమిటీ ఎన్నిక

సీఐటీయూ మండల కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం, కోశాధికారిగా కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా భీమమ్మ, అంజమ్మ, సహాయ కార్యదర్శులుగా కాద్యనాయక్, కృష్ణయ్య, సభ్యులను ఎన్నికయ్యారు.



ఇబ్రహీంపట్నం: చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు



ఇబ్రహీంపట్నం రూరల్: బొంగ్లూర్ గేటు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో..

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇబ్రంహీపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఐలమ్మ ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరాలకు ఆదర్శమని కొనియాడారు. – సాక్షి, నెట్‌వర్క్



మంచాల: చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో అధికారులు, నాయకులు



ఆమనగల్లు: ఐలమ్మ విగ్రహం వద్ద..



యాచారం: ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ



కడ్తాల్: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



తుర్కయంజాల్: ఐలమ్మ వర్ధంతిలో సీపీఎం నాయకులు



మాడ్గుల: ఐలమ్మ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



మంచాల: అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

ఆమనగల్లు: మండలంలోని గౌరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి, గేటుతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంతోష, ఆమనగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వీరిని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, డీఈఓ సుశీందర్‌రావు అవార్డులు అందజేసి సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ముగ్గురిని ఆమనగల్లు ఎంఈఓ పాండు అభినందించారు.

మంచాలలో ఆరుగురు

మంచాల: మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆరుగురిని ప్రభుత్వం ఎంపిక చేసింది. వారిలో ఎండీ జావెద్, మోతిలాల్, నిర్మల రాథోడ్, గడ్డం నారాయణరెడ్డి, ప్రసన్న కుమారి, రాజేందర్‌రెడ్డి ఉన్నారు. బుధవారం వీరిని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించి, అవార్డులు అందజేశారు.

బాధ్యత పెరిగింది

అబ్దుల్లాపూర్‌మెట్: అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఊరడి లావణ్య అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో సెకండరి గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న లావణ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డు అందుకున్నారు.



ఆమనగల్లు: అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

కడ్తాల్‌లో ఐదుగురు

కడ్తాల్: మండల పరిధిలో పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మీనర్సింహామూర్తి, ప్రవీణ్‌రెడ్డి, రామ్మోహన్, అబ్దుల్ రజాక్, హేమలత ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్: అవార్డు స్వీకరిస్తున్న లావణ్య

క్లుప్తంగా

ఆదాయంతోనే గ్రామాల అభివృద్ధి



ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న లక్ష్మీనర్సింహారెడ్డి

కడ్తాల్: గ్రామ పంచాయతీల అభివృద్ధి సొంత ఆదాయ వనరులపై ఆధారపడి ఉంటుందని సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం రాజేంద్రనగర్‌లో జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలోని ఎస్‌కే రావు ఆడిటోరియంలో 19 రాష్ట్రాలకు చెందిన 64 మంది స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ పంచాయతీరాజ్, సీనియర్ కన్సల్టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సభలో లక్ష్మీనర్సింహారెడ్డి ప్రసంగించి గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రొఫెసర్ దిలీప్‌కుమార్ పాల్, అంజన్‌కుమార్ బాంజీయా, అన్నాదొరై, అజిత్‌కుమార్, ఆశాలత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ మార్చాలి



రిలే దీక్షలో రైతులు, నాయకులు

కడ్తాల్: 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ అలైన్‌మెంట్ రద్దు చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో చేపట్టిన రిలేదీక్షలు బుధవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో నాగేశ్, శ్రీనివాస్‌జీ, గణేశ్‌ముదిరాజ్, శివ, పవన్‌లు కూర్చున్నారు. దీక్షలు చేపట్టిన రైతులకు, వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. మండల కేంద్రంతో పాటు, గ్రామాల్లోని రైతుల వ్యవసాయ పొలాల మీదుగా 765 కేవీ బీదర్–మహేశ్వరం హైటెన్షన్ విద్యుత్ లైన్ ఏర్పాటుతో తీవ్రంగా నష్టపోతున్నామని, వెంటనే అలైన్‌మెంట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేస్తున్న రాజు

ఇబ్రహీంపట్నం రూరల్: ఆదపలో ఉన్న వారికి అండగా నిలవాలని బీఆర్‌ఎస్ పార్టీ యువజన విభాగం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షుడు జెర్కొని రాజు అన్నారు. మండలంలోని కప్పపహాడ్ గ్రామానికి చెందిన జంగలి అరుణ్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న రాజు బుధవారం గ్రామానికి చేరుకొని అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం పిల్లల చదువుల కోసం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండాని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్‌కుమార్, వీరయ్య, జలందర్‌గౌడ్, అశోక్, శంకరయ్య, యాదయ్య, శివకుమార్, జలందర్, శివ, కిషోర్, శ్రవణ్, సాయి, సన్నీ, అజయ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు

కొత్తూరు: వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే యంత్రాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తుందని మండల వ్యవసాయ అధికారి గోపాల్‌నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదు ఎకరాలలోపు ఉన్న భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులకు యాభై శాతం, మిగితా వారికి నలభై శాతం సబ్సిడీతో యంత్రాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం బ్యాటరీ స్ప్రేయర్లు, సీడ్, ఫర్టిలైజర్ డ్రిల్స్, డ్రం సీడర్, కల్టివేటర్, బాండ్ ఫార్మర్, పవర్ టిల్లర్ అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు ఆధార్‌కార్డు, ట్రాక్టర్ పరికరాల కోసం ఆర్‌సీ బుక్, రెండు ఫొటోలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మట్టి రోడ్డు.. అవస్థలు చూడు!

- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న మండలవాసులు
- సమస్యల వలయంలో నాగిళ్ల గ్రామం
- పట్టించుకోని అధికార యంత్రాంగం



నాగిళ్ల–మాడ్గుల రహదారి దుస్థితి

మాడ్గుల: అస్తవ్యస్తమైన గ్రామీణ రోడ్లతో మండల ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు ఆపసోపాలు పడుతున్నారు. మండలంలోని నాగిళ్ల నుంచి అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్, కాత్రగాని తండా గ్రామస్తులు మాడ్గులకు రావాలంటే మట్టి రోడ్డే దిక్కు. అది కూడా గుంతలమయంగా మారడంతో వర్షాలు పడితే నరకయాతన అనుభవిస్తున్నారు. దీంతో నిత్యం పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులతో పాటు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

చినుకు పడితే చిత్తడే

చినుకు పడితే చాలు రోడ్లన్నీ చిత్తడిగా మారడంతో నాగిళ్ల నుంచి మాడ్గులకు మార్గంలో దొడ్లపహాడ్ వద్ద ద్విచక్ర వాహనదారులు బురదలో జారి పడుతున్నారు. నాగిళ్లవాసులు మండల కేంద్రానికి రావాలంటే ఐదు కిలోమీటర్ల మేర మట్టి రోడ్డులో ప్రయాణించి తరువాత బీటీ రహదారిని ఆశ్రయించాల్సిన దుస్థితి దాపురించింది. గ్రామస్తులు అనేక సార్లు రోడ్డు వేయాలని గత ఎమ్మెల్యేతో పాటు ప్రస్తుత ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం బీటీ రోడ్డు వేయాలని కోరుతున్నారు.

పొంగుతున్న డ్రైనేజీ



నాగిళ్లలో పారుతున్న డ్రైనేజీ నీరు

నాగిళ్ల గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఎటు చూసినా డ్రైనేజీ నీరు వీధుల్లో ప్రవహిస్తూనే ఉంది. చెత్త కుప్పలైతే గుట్టలుగుట్టలుగా దర్శమిస్తున్నాయి. దీంతో నిత్యం ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దోమలు, ఈగలు ప్రబలి అంటువ్యాధులు సంభవించే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారుల పాలనలో నడుస్తున్న గ్రామాలు నిధులు లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. దీంతో కార్యదర్శుల పరిస్థితి సైతం అగమ్యగోచరంగా మారింది.

రహదారి నిర్మించాలి



గ్రామం నుంచి ఎటు వెళ్లాలన్నా, బయటి వ్యక్తులు రావాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది. వర్షాకాలంలో అయితే వాహనాలు కూడా తిరుగలేని పరిస్థితి. ఎన్నిసార్లు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. నిధులు మంజూరు చేసి రహదారి నిర్మించాలి.

– రఘుపతి, గ్రామస్తుడు, నాగిళ్ల

ఇబ్బంది పడుతున్నాం



గ్రామం నుంచి ఎటు వెళ్లాలన్నా చాలా ఇబ్బందిగా ఉంది. అన్నీ మట్టి రోడ్లు కావడంతో గుంతలతో తిప్పలు తప్పడం లేదు. వర్షకాలంలో సమస్య మరీ ఎక్కువ. రెండు, మూడు కిలో మీటర్ల దూరం రహదారి నిర్మించేలా నిధులు మంజూరు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

– రాములు, గ్రామస్తుడు, నాగిళ్ల

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్యే నారాయణరెడ్డి



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ఆమనగల్లు: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి భగీరథ సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నం: నాలుగు రోజుల పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. గొరిదేవిపల్లి సబ్‌స్టేషన్, 2,500 కేడబ్ల్యూ పంపుల రెగ్యులర్ మెయింటనెన్స్ పనులు చేయాల్సిన కారణంగా గురువారం ఉదయం 6 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి అక్కడి నుంచి తాగునీటి సరాఫరా ఉండదని చెప్పారు. ఈ అంతరాయన్ని గమనించి ప్రజలు తాగునీటిని పొదుపు వాడుకోవాలని సూచించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ఇబ్రహీంపట్నం: వినోభానగర్‌లోని మాతాపితురుల సేవా సదనంలోని బజారు దీక్షిత 12వ జయంతిని పురస్కరించుకొని బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె దీక్షిత ఇటీవల అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా దీక్షిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని సీఐ మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

నందిగామ: మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ గౌస్ పాషాకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌రెడ్డి బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు జరుగుతుందన్నారు.



ఇబ్రహీంపట్నం: చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు



ఇబ్రహీంపట్నం రూరల్: బొంగ్లూర్ గేటు వద్ద సీపీఎం ఆధ్వర్యంలో..

ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల్లో వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నేతలు చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. ఐలమ్మ ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరాలకు ఆదర్శమని కొనియాడారు. – సాక్షి, నెట్‌వర్క్



మంచాల: చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో అధికారులు, నాయకులు



ఆమనగల్లు: ఐలమ్మ విగ్రహం వద్ద..



యాచారం: ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేస్తున్న సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ



కడ్తాల్: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



తుర్కయంజాల్: ఐలమ్మ వర్ధంతిలో సీపీఎం నాయకులు



మాడ్గుల: ఐలమ్మ విగ్రహం వద్ద సీపీఎం నాయకులు

ఓటరు తుది జాబితా విడుదల



ఆమనగల్లు: ఓటరులిస్ట్‌ను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ కుసుమమాధురి

ఇబ్రహీంపట్నం: ఓటరు తుది జాబితాను బుధవారం విడుదల చేశారు. మండల పరిధిలో 14 గ్రామ పంచాయతీలు, 10 ఎంపీటీసీ స్థానాలున్నాయి. మొత్తం 31,835 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 15,780 మంది, మహిళలు 16,053 మంది, ఇద్దరు ఇతరులుగా ఉన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో 144, ఎంపీటీసీ పరిధిలో 58 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. స్థానిక ఎంపీడీఓ వెంకటమ్మ, సూపరిండెంటెంట్ యెల్లంకి జంగయ్యగౌడ్‌లు సిబ్బందితో కలిసి మండల పరిషత్ కార్యాలయ నోటీసు బోర్డు తుది ఓటరు జాబితాను ప్రదర్శించారు.

ఆమనగల్లు ఓటర్లు 14,712 మంది

ఆమనగల్లు: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆమనగల్లు మండల ఓటర్లు 14,712గా అధికారులు ప్రకటించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండలంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఓటరు లిస్టు తుది జాబితాను, పోలింగ్ కేంద్రాల సంఖ్యను ఎంపీడీఓ కుసుమమాధురి ప్రకటించారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఓటరు లిస్టును ప్రదర్శించారు. మొత్తం ఓటర్లలో మహిళలు 7311 మంది, పురుషులు 7401గా ప్రకటించారు. అలాగే 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

కడ్తాల్ ఓటర్లు 34,112 మంది

కడ్తాల్: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు తుది ఓటరు జాబితాను ఎంపీడీఓ సుజాత, అధికారులతో కలిసి బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో విడుదల చేశారు. మండలంలో మొత్తం ఓటర్లు 34,112 ఉండగా, స్త్రీలు 16,621, పురుషులు 17,489, ఇతరులు ఇద్దరు ఉన్నాయి. పోలింగ్ కేంద్రాలు 60 ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించండి



ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్: రాజీవ్ యువ వికాసం పథకం కింద యువతకు ఉపాధి కల్పిస్తామని దరఖాస్తులు స్వీకరించి ఐదు నెలలు కావొస్తున్నా ప్రభుత్వం ఒక్కరికి కూడా నిధులు మంజూరు చేయలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నింగ్యారి యాదగిరి ఆరోపించారు. ఈ మేరకు బీజేపీ నాయకులు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సుజాతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి నిధులు మంజూరు చేసి, యువతకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, నాయకులు అంజయ్యయాదవ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

మహాసభలు విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

ఆమనగల్లు: కందుకూరు మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆమనగల్లు బ్లాక్ అధ్యక్షుడు దరువుల శంకర్ కోరారు. పట్టణంలోని మండల పరిషత్‌కార్యాలయ ఆవరణలో జిల్లా మహాసభల కరపత్రాలను బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మసున ఆనంద్‌కుమార్, కోట్ల వెంకటేశ్, రాచాలపల్లి నర్సింహ, సమన్వయ కమిటీ అధ్యక్షుడు యూనుస్, సభ్యులు తిరుపతి, శ్రీను, ఇమ్రాన్, రాజు, గిరి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నూతన మండల కమిటీతో నాయకులు

కడ్తాల్: తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ప్రతి నెల రూ.26 వేతనం ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్మికులకు ప్రతినెల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని కోరారు. మూడు నెలలుగా బకాయి ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం ఎంపీడీఓకు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

నూతన మండల కమిటీ ఎన్నిక

సీఐటీయూ మండల కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆశీర్వాదం, కోశాధికారిగా కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా భీమమ్మ, అంజమ్మ, సహాయ కార్యదర్శులుగా కాడ్యనాయక్, కృష్ణయ్య, సభ్యులను ఎన్నికయ్యారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



మంచాల: అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

ఆమనగల్లు: మండలంలోని గొరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసాచారి, గేటుతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సంతోష, ఆమనగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో వీరిని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, డీఈఓ సుశీందర్‌రావు అవార్డులు అందజేసి సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ముగ్గురిని ఆమనగల్లు ఎంఈఓ పాండు అభినందించారు.

మంచాలలో ఆరుగురు

మంచాల: మండలంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఆరుగురిని ప్రభుత్వం ఎంపిక చేసింది. వారిలో ఎండీ జావెద్, మోతిలాల్, నిర్మల రాథోడ్, గడ్డం నారాయణరెడ్డి, ప్రసన్న కుమారి, రాజేందర్‌రెడ్డి ఉన్నారు. బుధవారం వీరిని కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించి, అవార్డులు అందజేశారు.

బాధ్యత పెరిగింది

అబ్దుల్లాపూర్‌మెట్: అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు ఊరడి లావణ్య అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో మండల ప్రజాపరిషత్ పాఠశాలలో సెకండరి గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న లావణ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అవార్డు అందుకున్నారు.



ఆమనగల్లు: అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులు

కడ్తాల్‌లో ఐదుగురు

కడ్తాల్: మండల పరిధిలో పలు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఐదుగురిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మీనర్సింహామూర్తి, ప్రవీణ్‌రెడ్డి, రామ్మోహన్, అబ్దుల్ రజాక్, హేమలత ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు.



అబ్దుల్లాపూర్‌మెట్: అవార్డు స్వీకరిస్తున్న లావణ్య